## చేప పిల్లల పంపిణీ



చేప పిల్లలను పంపిణీ చేస్తున్న సీతమ్మ

దుమ్ముగూడెం, అక్టోబర్ 5: మండలంలోని 120 చెరువుల్లో పెంపకానికి 16,32,000 చేప పిల్లలను గురువారం దుమ్ముగూడెంలో రైతులకు జడ్పీటీసీ సభ్యురాలు తెల్లం సీతమ్మ పంపిణీ చేశారు. ఎంపీడీవో ముత్యాలరావు, సర్పంచ్ మట్టం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వన్య ప్రాణులను చంపొద్దు



గొత్తికోయలతో మాట్లాడుతున్న అటవీ అధికారులు

పర్ణశాల, అక్టోబర్ 5: వన్య ప్రాణులను చంపొద్దని ఫారెస్ట్ రేంజర్ కనకమ్మ కోరారు. దుమ్ముగూడెం రేంజ్ పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతంలోగల గొత్తికోయ గిరిజన గ్రామం కొండవాయిలో బుధవారం వన్యప్రాణుల రక్షణ వారోత్సవం నిర్వహించారు. గొత్తికోయలతో ఆమె మాట్లాడుతూ.. వన్య ప్రాణులను చంపడం చట్టరీత్యా నేరమని అన్నారు. వాటిని వేటాడితే జైలుపాలవుతారని హెచ్చరించారు. నీటి కోసం గ్రామంలోకి వన్య ప్రాణులు వస్తే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలని, రక్షించాలని కోరారు. పొలాల్లో అడవి పందులు కనిపిస్తే.. వాటిని వేటాడకుండా ఎర్రటి గుడ్డలు చూపిస్తే బెదిరి వెళ్లిపోతాయని చెప్పారు. అడవిలో వన్యప్రాణులను వేటడటానికి ఉచ్చులు పెట్టడం చట్టరీత్యా నేరమని తెలిపారు. వన్య ప్రాణులను రక్షించడం మనందరి బాధ్యతని అన్నారు. అధికారులు నంద, సృజనకుమార్, అనార్కలి తదితరులు పాల్గొన్నారు.

## అనాథాశ్రమానికి పది క్వింటాళ్ల బియ్యం

టేకులపల్లి, అక్టోబర్ 5 : ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ, హరిసింగ్ నాయక్ దంపతుల కుమార్తె రుద్రభారతి ప్రియ మొదటి పుట్టినరోజు వేడుకలను హేమచంద్రాపురంలోని అమ్మ అనాథాశ్రమంలో ఎమ్మెల్యే దంపతులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథాశ్రమానికి ఎమ్మెల్యే దంపతులు పది క్వింటాళ్ల బియ్యం అందజేశారు. అనాథాశ్రమంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేశారు. అనాథాశ్రమం పాస్టర్లు బీఆర్ఎస్ నాయకులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, బోడ బాలూనాయక్, రామానాయక్, కిషన్ నాయక్, కంభంపాటి చంద్రశేఖర్ రావు, లక్కినేని శ్యాంబాబు, బానోత్ రవి కుమార్, సర్పంచ్‌లు అజ్మీర గలక, మాలోత్ రాజేందర్ నాయక్ పాల్గొన్నారు.

## ఎల్‌వోసీ అందజేత

ఆళ్లపల్లి, అక్టోబర్ 5: ఆళ్లపల్లి గ్రామానికి చెందిన సర్వ సంపత్ కుమారుడికి చికిత్సనిమిత్తం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఎల్‌వోసీని గురువారం హైదరాబాద్‌లోని తన చాంబర్‌లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అందజేశారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని అన్నారు. పేదలు వైద్య ఖర్చుల కోసం అప్పులు చేసి అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం రిలీఫ్ ఫండ్ ప్రవేశపెట్టి మంజూరు చేసి భరోసా కల్పిస్తున్నారన్నారు.

## అన్నదానానికి రూ.లక్ష అందజేత

భద్రాచలం, అక్టోబర్ 5: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఉచిత అన్నదాన పథకానికి హైదరాబాద్‌లోని విద్యానగర్ వాస్తవ్యులు బంగారాజు, మల్లేశ్వరి దంపతులు రూ. లక్ష దేవస్థానం అధికారి లింగాల సాయిబాబాకు గురువారం అందజేశారు.

# పేదోళ్లకు గూడు.. ఇస్తున్నది చూడు

**ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

**'గృహలక్ష్మి' ప్రొసీడింగ్స్ అందజేత**



కొత్తగూడెం అర్బన్: ప్రొసీడింగ్ కాపీలు అందిస్తున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 4: అర్హులైన ప్రతి ఒక్కరికీ నీడ కల్పించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం 'గృహలక్ష్మి' పథకం కింద గూడు కల్పిస్తున్నదని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో గురువారం 'గృహలక్ష్మి' లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందించారు. ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారులు ఇళ్లు కట్టుకునేందుకు మూడు విడతలుగా మొత్తం మూడులక్షల రూపాయల చొప్పున వారి బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం రూపంలో లబ్ధి చేకూరుతున్నదని అన్నారు. వీటన్నింటిని ప్రజలు గమనించాలని, గుర్తుంచుకోవాలని, కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని కోరారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన 240 మందికి ప్రొసీడింగ్ కాపీలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు సుజాత, కళ్యాణి, విజయలక్ష్మి, సాహెరాబేగం, సత్యవతి, సత్యభామ, పద్మ, ఆమని, సమైఖ్య, పరమేష్, వేణు, పరమేష్, ప్రసాద్, రుక్మాంగధర్, నర్సింహ, లక్ష్మణ్, విజయ్, చారి, అనిల్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు బుచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ జి.రఘు, తహసీల్దార్ దొడ్డా పుల్లయ్య పాల్గొన్నారు.

**సుజాతనగర్ మండలంలో 800 మందికి..**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 5: సుజాతనగర్ మండలంలో 759 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గురువారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి వేల కోట్లు తీసుకొచ్చానని అన్నారు. ప్రజలందరి ఆశీర్వాదంతో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని అన్నారు. మండలంలోని మంగపేట-14, కోమటిపల్లి-17, కోయగూడెం-41, లక్ష్మీదేవిపల్లి తండా-23, మాలబంజర-17, నర్సింహసాగర్-34, నాయకులగూడెం-108, కొత్త అంజనాపురం-60, నిమ్మలగూడెం-52, పాత అంజనాపురం-52, రాఘవాపురం-6, సర్వారం-100, సీతంపేట-23, సీతంపేట బంజర-62, సింగభూపాలెం-16, సుజాతనగర్-134 (మొత్తం 769) మందికి ప్రొసీడింగ్స్ అందించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు కంచర్ల చంద్రశేఖర్ రావు, భూక్యా విజయలక్ష్మి, శిరీష, బత్తుల మానస, మూడ్ గణేష్, పెద్దమళ్ల శోభారాణి, భూక్యా రాంబాబు, మండె వీర హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# 12న రైల్వే స్టేషన్ ముట్టడి



సమావేశంలో పాల్గొన్న అఖిలపక్షం నాయకులు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 5: ఈ నెల 12న భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) రైల్వే స్టేషన్‌ను ముట్టడించాలని అఖిలపక్షం నిర్ణయించింది. కొత్తగూడెంలో గురువారం అఖిలపక్షం సమావేశంలో నాయకులు మాట్లాడుతూ... కరోనా కంటే ముందుగా భద్రాచలం రోడ్‌కు ఏడు రైళ్లు వచ్చేవని చెప్పారు. ప్రస్తుతం ఉదయం ఒకటి, రాత్రి ఒకటి మాత్రమే తిరుగుతున్నాయని, మిగతావన్నీ రద్దయ్యాయని, ఈ రైల్వే స్టేషన్‌ను బొగ్గు రవాణా కోసమే నడిపిస్తున్నారని అన్నారు. కొత్తగూడెం పారిశ్రామిక ప్రాంతానికి, భద్రాచలం రాములవారి సన్నిధికి వచ్చి వెళ్లే వారికి సౌకర్యంగా ఉండేలా ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలన్న డిమాండుతో ఈ నెల 12న రైల్వే స్టేషన్‌ను ముట్టడించాలని సమావేశం నిర్ణయించింది. నాయకులు శ్రీనివాస రెడ్డి, జమలయ్య, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, బానోత్ ధర్మా, ఏదులాపురం గోపాలరావు, కొవ్వూరు రైల్వే లైన్ సాధన సమితి కన్వీనర్ కొదమసింహం పాండురంగాచార్యులు పాల్గొన్నారు.

## రామయ్యకు నిత్య వైభవం

భద్రాచలం, అక్టోబర్ 5: భద్రాద్రి సీతారామచంద్రస్వామి దేవస్థానంలో గురువారం రామయ్యకు అర్చకులు నిత్య వైభవం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య బలిహరణం, నిత్య హోమాలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

## డీజిల్ చోరీపై కేసు

కరకగూడెం, అక్టోబర్ 5: మండలంలోని అనంతారం గ్రామంలో ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఓ కిరాణాషాపులో గుర్తుతెలియని దుండగులు డిజిల్ దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు 24 గంటల వ్యవధిలోనే సీసీ కెమెరాల సాయంతో కేసు ఛేదించారు. గురువారం ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై రాజారామ్ కేసు దర్యాప్తు చేపట్టారు.

## క్రీడాసామగ్రి అందజేత

కరకగూడెం, అక్టోబర్ 5: మండలంలోని సమత్ భట్టుపల్లి పంచాయతీలో యువకులకు, క్రీడాకారులకు క్రీడా సామగ్రిని ఎంపీపీ రేగా కాళిక గురువారం అందజేశారు. సర్పంచ్ పోలెబోయిన శ్రీవాణి పాల్గొన్నారు.

# పాల్వంచ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు



ఫిల్టర్ బెడ్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ స్వామి

పాల్వంచ, అక్టోబర్ 5: పాల్వంచ పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని సంబంధిత సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ స్వామి ఆదేశించారు. కరకవాగులోగల ఫిల్టర్ బెడ్‌ను ఆయన గురువారం పరిశీలించారు. కిన్నెరసాని నుంచి వచ్చే నీటిని సక్రమంగా శుద్ధి చేస్తున్నదీ లేనిదీ పరిశీలించారు. రా వాటర్ పూర్తిగా ఫిల్టర్ అయిన తర్వాత మాత్రమే వాటర్ ట్యాంకులకు పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం అశ్రద్ధ చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంట్రాక్ట్ కాలనీలోని రోడ్లను పరిశీలించారు. మున్సిపల్ ఏఈ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చంద్రుగొండ, అక్టోబర్ 5 :అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఇచ్చే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులే ఉపయోగించుకోవాలని, కుటుంబ సభ్యులు ఉపయోగించుకోవద్దని జిల్లా స్త్రీ, శిశుసంక్షేమశాఖాధికారి (డీడబ్ల్యూవో) విజేత స్పష్టం చేశారు. పోకలగూడెం గ్రామంలో గురువారం ఆమె నేరుగా లబ్ధిదారులతో మాట్లాడి అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యులు పౌష్టికాహారాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించుకోవడం సరికాదన్నారు. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని ఉపయోగించుకోవాలన్నారు. సీడీపీవో నిర్మలజ్యోతి, సూపర్‌వైజర్ శకుంతల పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

# దేవీ శరన్నవరాత్రోత్సవాల మండపానికి భూమి పూజ

పాల్వంచ, అక్టోబర్ 5: పట్టణంలోని బొల్లోరుగూడెం రామాలయం వద్ద శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల మండపానికి గురువారం డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు భూమి పూజ చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు సత్యం, సురేష్, సాగర్, శ్రీకాంత్, శ్రీనాథ్, యశ్వంత్, సాయి, బాడిశ శంకర్‌రావు, చందూనాయక్, బేతంశెట్టి వెంకట్, సాయి, సత్తి, సుమంత్, కేశబోయిన కోటేశ్వరరావు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న కొత్వాల



## విద్యార్థులకు సాయం

అశ్వాపురం, అక్టోబర్ 5: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 24 మంది పేద విద్యార్థులకు రూ.5వేల చొప్పున గురువారం గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యుడు సోమయ్య అందించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సులోచనారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.